
# యేసు బర్తిమయిని మరియు ఇతరులను స్వస్థపర్చాడు

## అనారోగ్యంతో బాధపడేవారిని స్వస్థపర్చడానికి క్రైస్తవులు ప్రార్థించారు

పిల్లలకు బోధించేవారు H2b పాఠం చదివి ధ్యానించాలి.



**ప్రార్థన :** "పరలోకపు తండ్రీ, విశ్వాసులమైన మా పట్ల నీ ప్రేమ ఎన్నడూ వాడిపోదు. మా సంఘ సభ్యులు అనారోగ్యంగా ఉన్నా లేదా బాధలలో ఉన్నా నీ యందే నమ్మకముంచడానికి సహాయం చేయి."

**1. అనారోగ్యంగా ఉన్నవారికి మరియు శ్రమలననుభవిస్తున్న వారికి సేవచేయునట్లు నీ సంఘాన్ని నడిపించడానికి సిద్ధపడు.**

ఎక్కడైతే అనేకులు క్రైస్తవ విశ్వాసులుగా మారుతున్నారో మరియు క్రొత్త సంఘాలు స్థాపించబడుతున్నాయో అక్కడ శారీరక స్వస్థత సౌవార్తీకరణలో ఒక సాధారణ అంశం. మరియు సహవాసమనే శరీరంలో కూడ ముఖ్యమైన భాగం.

విశ్వాసులు అనారోగ్యంగా ఉన్నప్పుడు లేదా శ్రమలననుభవిస్తున్నప్పుడు దేవునికి ఆవిషయంలో ఒక ఉద్దేశ్యం ఉంటుంది. వాటన్నింటిలో దేవుని ఉద్దేశమేమిటో గ్రహించి, ఆయన యందు నమ్మకముంచేలా వారికి సహాయపడడమే మన కర్తవ్యం.

**మార్కు 10:46-52** చదివి క్రింది విషయాలు కనుగొనండి.

- బర్తిమయి శ్రమలు ఎంత తీవ్రమైనవి?
- యేసు ప్రజల కొరకు ఏం చేయగలడని బర్తిమయి నమ్మాడు?
- బర్తిమయి చేసిన విన్నపమేమిటి?
- బర్తిమయి విన్నపాన్ని అంగీకరించడానికి అతనిలో యేసు ఏమి చూశాడు.

**యోహాను 9వ అధ్యాయంలో** క్రింది విషయాలు కనుగొనండి.

- ఆ వ్యక్తి గ్రుడ్డివాడుగా జన్మించడంలో దేవుని ఉద్దేశమేమి? *(1-3వ)*
- ఆ గ్రుడ్డివాడు స్వస్థత పొందడానికి ఏం చేయవల్సివచ్చింది? *(6-11వ)*
- తనను గూర్చి అతడు ఏమి నమ్మాలని యేసు కోరాడు? *(35-38వ)*
- యేసును నమ్మడానికి అంగీకరించని వారిపట్ల దేవుని ఉద్దేశమేమి? *(39-41వ)*

హెబ్రీ **12:5-14**లో క్రింది విషయాలు కనుగొనండి.

- శ్రమనొందుతున్న విశ్వాసులను దేవుడు ఏ విధంగా చూస్తాడు? *(5-8వ)*
- మన కష్టాల నుండి శ్రమల నుండి దేవుడు ఏ మంచిని రాబడతాడు? *(9-11వ)*
- మన ప్రవర్తన దుష్టప్రవర్తన అయినట్టయితే మనమేమి చర్యలు తీసుకోవాలి? *(13వ)*
- మనం ఇతరుల పట్ల అనుచితంగా ప్రవర్తించినట్లయితే ఏ చర్యలు తీసుకోవాలి? *(14వ)*

యాకోబు 5:13-20లో క్రింది విషయాలు కనుగొనండి.

- శ్రమలు సంభవించినప్పుడు విశ్వాసులేం చేయాలి? *(13వ)*
- అనారోగ్యం కలిగినప్పుడు విశ్వాసులేం చేయాలి? *(14వ)*
- అనారోగ్యంగా ఉన్న విశ్వాసుల కొరకు సంఘ నాయకులేం చేయాలి? (14వ)

- ఒకవేళ తాము ఏవైనా పాపాలు చేసినట్టయితే అనారోగ్యంగా ఉన్న విశ్వాసులేం చేయాలి? (15వ)
- అనారోగ్యంగా ఉన్న వారిని ఎటువంటి ప్రార్థన స్వస్థపర్చగలదు? (15వ)
- ఒక పాపి సత్యంలోకి వచ్చినప్పుడు ఏం జరుగుతుంది? (19-20వ)

**2. రాబోయే వారం కొరకు మీ తోటి పనివారితో కలిసి కార్యక్రమాలను రూపొందించుకోండి.**

మీరెవరి గృహమైనా దర్శించినప్పుడు ఆ ఇంట్లో ఎవరైనా అనారోగ్యంగా ఉంటే దేవుని దయ మరియు శక్తికి నిదర్శనంగా ఆ వ్యక్తిని స్వస్థపర్చమని ప్రార్థించాలి. ప్రతి సంఘ నాయకుడు విశ్వాసుల ఇండ్లను దర్శించడానికి వెళ్ళినప్పుడు తనతో ఒక చిన్న సీసాలో శుభ్రమైన నూనెను తీసుకొని వెళ్లాలి. అక్కడెవరైనా అనారోగ్యంగా ఉంటే నూనె నంటి ప్రార్థించాలి.

మీ సహవాసంలో అనారోగ్యంగా ఉండి శ్రమనొందుతున్న విశ్వాసులను దర్శించి, ధైర్యపర్చి వారి కొరకు ప్రార్థించండి.

**స్వస్థపర్చడానికి సూచనలు**

అనారోగ్యంగా ఉన్నవారి కొరకు శ్రమలలో ఉన్న వారి కొరకు ప్రార్థించడానికి మీరు వెళ్ళేటప్పుడు పాటించవల్సిన కొన్ని సూచనలు ఇక్కడ ఇవ్వబడ్డాయి.

ఎ) అనారోగ్యంగా ఉన్నవారి కొరకు ప్రార్థించేంత వరకు ఆహారం కొరకుగానీ నీళ్ళు త్రాగడానికిగానీ లేదా ఏదైనా పని నిమిత్తంగానీ ఆగవద్దు.

బి) అనారోగ్యంగా ఉన్నవారితోనూ వారి కుటుంబ సభ్యులతోనూ మాట్లాడి అనారోగ్యంగా ఉన్న విశ్వాసి యొక్క ప్రవర్తన, అలవాట్లు, మతపరమైన నమ్మకాలు, సంబంధ బాంధవ్యాలు మొదలైన వివరాలు తెలుసుకొండి. దానివల్ల ఆ శారీరక అస్వస్థతకు ఆత్మీయ కారణాలేమిటో తెలుస్తుంది.

సి) ఆ వ్యక్తి అనారోగ్యానికి కారణమేమిటో పరిశుద్ధాత్ముడు చెప్పినప్పుడు జాగ్రత్తగా విని ఆ వ్యక్తి కొరకు నీవేం చేయాలని దేవుడు కోరుతున్నాడో తెలుసుకో.

డి) మూడు రకాల అనారోగ్యాలున్నాయని ఆ రోగికి చెప్పండి.

- తీర్పుకు దారితీసే అనారోగ్యం : మన ప్రవర్తన మరియు మన సంబంధాలు దేవున్ని దుఃఖపర్చడంవల్ల వచ్చేది.
- మరణానికి దారి తీసే అనారోగ్యం : ప్రభువుతో ఉండడానికి మనం వెళ్ళే సమయం ఆసన్నమైనందున వచ్చేది.
- దేవున్ని మహిమపర్చడానికి వచ్చే అనారోగ్యం: దేవుడు దానిని స్వస్థపర్చడంద్వారా తన శక్తిని బయలుపర్చేందుకు వచ్చేది.

ఇ) ఆ రోగి మరియు అతని కుటుంబం తమతమ పాపాలు ఒప్పుకోవడానికి మరియు ఒకరితోఒకరు ఒప్పుకోవడానికి కొంత సమయమివ్వండి. వారిలో ఎవరైనా తమ పాపాలు ఒప్పుకొంటే దేవుడు ఆ పాపాలు క్షమించాడని వారితో చెప్పండి.

ఎఫ్) ఆ అనారోగ్యానికి కారణమేమిటో మీరు గుర్తించగలిగితే నీతిగా ఎలా జీవించాలో ఇతరులతో మంచి సంబంధాలు ఎలా నెలకొల్పుకోవాలో ఆ రోగికి సూచనలివ్వండి.

జి) అనారోగ్యంగా ఉన్న వ్యక్తి కొరకు ప్రార్థించండి. దేవుడు ఆ వ్యక్తిని బాగుచేయాలనుకొంటున్నాడని మీరు భావిస్తే అతనికి / ఆమెకు నూనెరాసి స్వస్థపర్చమని ప్రార్థించండి. డాక్టర్ కొరకు, వాడుతున్న మందుల కొరకు ప్రార్థిస్తే సరిపోదు. ఆ సమయంలో రోగిని స్వస్థపర్చడం దేవుని చిత్తం కాదని మీకనిపిస్తే అతన్ని / ఆమెను సహనం, సంతోషం మరియు విశ్వాసంతో ఆశీర్వదించమని దేవున్ని ప్రార్థించండి.

**3. మీ తోటి పనివారితో కలిసి రాబోయే ఆరాధన సమయం కొరకు కార్యక్రమాన్ని రూపొందించుకోండి.**

దేవుడు యేసునామంలో రోగులనెలా స్వస్థపరుస్తాడో వివరించండి.

లూకా 17:11–19 నుండి పదిమంది కుష్ఠురోగులకథను చదవండి.



**యేసు పదిమంది కుష్ఠురోగులను స్వస్థపర్చాడు.**
**వారిలో కేవలం ఒక్కడే ఆయనకు కృతజ్ఞత తెలుపడానికి తిరిగి వచ్చాడు.**

ఇటీవలి కాలంలో వారు అనుభవించిన స్వస్థతను గూర్చి విశ్వాసులు సాక్ష్యమివ్వాలి, **దేవునికి వందనాలు చెప్పాలి.**

**పిల్లలు** తాము తయారుచేసుకొన్న నాటికలు, కవితలు మొదలైన వాటిని ప్రదర్శించాలి. ప్రశ్నలు అడగాలి.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి దేవుడు ఇశ్రాయేలీయులకిచ్చిన "మన్నా" అనే అద్భుతమైన ఆహారం గూర్చి చెప్పండి లేదా చదవండి, నిర్గమ 16వ అధ్యాయం.

పరలోకం నుండి వచ్చే నిజమైన ఆహారం యేసేననీ మనం విశ్వాసంతో ప్రభురాత్రి భోజనంలో పాల్గొన్నట్టయితే జీవదాయకమైన ఆయన శక్తిని మనం అనుభవించవచ్చని వివరించండి.

1 పేతురు 2:24ను **కంఠస్థం చేయండి.**

చిన్నచిన్న గుంపులుగా విడిపోయి ఒకరినొకరు ప్రోత్సహించుకోవాలి మరియు ఒకరికొరకొకరు ప్రార్థించాలి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net